ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

ఎడిటర్; నాగేంద్ర సంపుటి : 01 । సంచిక : 264 । హైదరాబాద్ బుధవారం 26-12 - 2024 పేజీలు : 4 । వెల రూ.6/-




## కెన్ - బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన మోదీ

మధ్యప్రదేశ్ లోని ఖజురహోలో శంకుస్థాపన కార్యక్రమం రెండు నదుల నీటిని ప్రాజెక్టు నమూనాలో పోసిన మోదీ నదుల అనుసంధానం ద్వారా లక్షలాది రైతు కుటుంబాలకు లబ్ధి

కెన్ - బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. మధ్యప్రదేశ్ లోని ఖజురహోలో జరిగిన కార్యక్రమంలో శంకుస్థాపన చేశారు. 2లో



## 'అంబేడ్కరే' 2025 ఎజెండా!

### రేపటి బెళగావి వర్కింగ్ కమిటీ భేటీలో
### కాంగ్రెస్ కార్యాచరణ.. అమిత్‌షా రాజీనామా కోసం ఉద్యమం!
### సమావేశానికి 'నవ సత్యాగ్రహ బైఠక్'గా నామకరణం

న్యూఢిల్లీ, డిసెంబరు 24: అంబేడ్కర్‌ను కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా రాజ్యసభలో అవమానించారంటూ పెద్దఎత్తున ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ అంశాన్నే ప్రధాన ఎజెండాగా చేసుకుని 2025లో ఉద్యమించడానికి కార్యాచరణ సిద్ధం చేయాలని గురువారం బెళగావిలో జరిగే వర్కింగ్ కమిటీ సమావేశంలో తీర్మానించనుంది. 2లో



## పధాని నరేంద్రమోదీతో చంద్ర బాబు భేటీ

న్యూ ఢిల్లీ : ప్రధాని నరేంద్రమోదీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడునేడు ఢిల్లీ లో భేటీ అయ్యారు. రాబోయే కేంద్ర బడ్జెట్?లో ఏపీకి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అలాగే రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై వారి మధ్య చర్చ జరిగింది. 2లో




## క్రీస్తు జన్మదినం..
## ప్రపంచానికి పండుగ దినం - సీఎం చంద్రబాబు

క్రిస్మస్ సందర్భంగా క్రిస్టియన్ సోదరులకు సీఎం చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. సర్వ మానవాళికి శాంతి సందేశాన్నిచ్చిన యుగకర్త యేసు క్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండుగ దినం అని అన్నారు. ప్రేమ మార్గంలో ఎవరి మనసునైనా జయించవచ్చని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2లో




డెస్క్?: పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అంటే ఎవరికీ ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.. ఆయన పేరు ఎప్పుడూ సోషల్ మీడియాలో ట్రెండింగ్?లోనే ఉంటుంది. ఒకప్పుడు పవన్? సినిమా వస్తోందంటే.. ఆ సినిమా అనౌన్స్?మెంట్? దగ్గర్నుంచే రికార్డుల మోత షురూ అయ్యేది. 2లో

## రహదారులు..రికార్డులు!
## దటీజ్ డిప్యూటీ సీఎం పవన్

**పవర్? స్టార్?గా సినిమాల్లో రికార్డుల మోత**
**పొలిటికల్? స్టార్?గా పాలిటిక్స్?లో సరికొత్త రికార్డులు**
**రాజకీయాల్లోనూ అదే ఒరవడి చూపుతున్న లీడర్?**
**కొత్త రోడ్ల నిర్మాణం, రిపేర్ల పరంగా ఫుల్? స్పీడప్?**
**50 రోజుల్లో 11వేల కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం**
**స్వాతంత్ర్యం తర్వాత మా ఊరికి రోడ్డొచ్చింది**
**సంబురంగా చెప్పుకుంటున్న గిరిజనులు**

డెస్క్?: పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అంటే ఎవరికీ ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.. ఆయన పేరు ఎప్పుడూ సోషల్ మీడియాలో ట్రెండింగ్?లోనే ఉంటుంది. ఒకప్పుడు పవన్? సినిమా వస్తోందంటే.. ఆ సినిమా అనౌన్స్?మెంట్? దగ్గర్నుంచే రికార్డుల మోత షురూ అయ్యేది. ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్, ట్రైలర్, ఆడియో సింగిల్స్, ప్రీ రిలీజ్ బిజినెస్, ఫస్ట్ డే కలెక్షన్స్.. ఇట్లా చెప్పుకుంటూ పోతే, ప్రతీదీ రికార్డే.. ఇక.. సక్సెస్, ఫెయిల్యూర్‌తో సంబంధం లేకుండా పవన్ సినిమాలకి వసూళ్ల జాతర ఉండేది. టాలీవుడ్?లో ఒకప్పుడు ఆయనే హయ్యస్ట్ పెయిడ్ హీరోగా ఉన్నారు. ఇప్పుడూ సినిమాలు చేస్తున్నప్పటికీ అంతకంటే రాజకీయాలకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారు.

**రాజకీయాల్లో సూపర్? పవర్?..**

రాజకీయాల్లోనూ పవన్ అంటే సూపర్? పవర్? అన్నట్టుగా మారిపోయింది. ఈ మధ్య ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్?తో విజయాలు సాధించి విక్టరీ కొట్టిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా 'పొలిటికల్ పవర్ స్టార్' అంటూ పవన్ మారిపోయారు. మరి, ఆ స్థాయికి తగ్గట్టు డిప్యూటీ సీఎం హోదాలో ప్రజల కోసం పని చేస్తున్న విధానం కూడా అంతే దూకుడుగా ఉంటోంది.

%పనిచెయ్యడం అంటే ఇలా ఉండాలి..

మామూలుగా అయితే.. రాజకీయాల్లో నాయకులు 'పని చెయ్యడం' అనేది, సొంత పనుల విషయంలోనే జరుగుతుంది. పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తల్ని మేపడం కోసమే అధికారం.. అనుకుంటుంటారు.

కానీ, ఇక్కడ పొలిటికల్? పవర్? స్టార్? పవన్ రూటే సెపరేటు. స్వార్జితాన్ని అధికారంలోకి వచ్చాక కూడా ప్రజల కోసం ఖర్చు చేస్తున్న ఏకైక నాయకుడిగా జనసేనాని మిగిలిపోయారు. ఇంకోపక్క, డిప్యూటీ సీఎం హోదాలో ప్రజల అవసరాలు గుర్తించి అత్యంత బాధ్యతాయుతంగా పని చేస్తున్నారు.

**గ్రౌండ్? లెవల్?లో..**

పని చేయడమంటే ఆషామాషీగా కాదు.! రికార్డు స్థాయిలో.! ఔను, జస్ట్ 50 రోజుల్లోనే, 11 వేల కిలోమీటర్ల మేర రాష్ట్రంలో రోడ్లను (సీసీ రోడ్లు) నిర్మించారు. అదీ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో. కూటమి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన రోడ్ల నిర్మాణం, రిపేర్లు, కొత్త రోడ్ల పనులు చేపట్టిన తీరును తెలియజేస్తోంది. తన శాఖ నుంచి జరుగుతున్న రోడ్ల నిర్మాణం విషయంలో.. గ్రౌండ్ లెవల్ నుంచే తనదైన శైలిలో పర్యవేక్షణ చేస్తున్నారు.

స్వాతంత్ర్యం తర్వాత మా ఊరికి రోడ్డు..

మా ఊళ్లో రోడ్లు వచ్చాయ్.. స్వాతంత్ర్యం తర్వాత గిరిజన గ్రామాల్లో రోడ్లను చూడటం ఇదే ప్రథమం.. అంటే జనం చర్చించుకుంటున్నారు. రోడ్ల విషయమై, ప్రజలే రికార్డుల ప్రస్తావన తెస్తున్నారు. ఇక.. పరిపాలనలో పవన్ కళ్యాణ్ తెచ్చిన మార్పు ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. జనసేన కార్యకర్తలుగా మారి పవన్ కళ్యాణ్ అభిమానులైతే, తమ తమ గ్రామాల్లో రికార్డు స్థాయిలో అత్యంత బాధ్యతాయుతంగా జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి మాట్లాడుకుంటున్నారు. 'ఒకప్పుడు సినిమా రికార్డుల గురించి మాట్లాడుకు నేవాళ్లం.. ఇప్పుడు పొలిటికల్ రికార్డులు.. పరిపాలన రికార్డులు.. అభివృద్ధి రికార్డుల గురించి మాట్లాడుతున్నాం.. అని జనసైనికులు చెబుతున్నారు. రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ తీసుకొస్తానన్న మార్పు ఇదే! ఈ మార్పు మంచిదే అంటూ గొప్పగా చెప్పుకుంటున్నారు.

## క్రీస్తు జన్మదినం..
## ప్రపంచానికి పండుగ దినం : సీఎం చంద్రబాబు

క్రిస్మస్ సందర్భంగా క్రిస్టియన్ సోదరులకు సీఎం చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. సర్వ మానవాళికి శాంతి సందేశాన్నిచ్చిన యుగకర్త యేసు క్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండుగ దినం అని అన్నారు. ప్రేమ మార్గంలో ఎవరి మనసునైనా జయించవచ్చని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

ప్రేమ, కరుణ, సహనం, దయ, త్యాగ గుణాలను అలవాటు చేసుకుని జీవితాన్ని శాంతిమయం చేసుకుందామని అన్నారు. సర్వ మానవాళికి మేలు కలగాలని ప్రభువును ప్రార్థిద్దామని సీఎం చంద్రబాబు ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.క్రిస్మస్ శుభాకాంక్షలు : డిప్యూటీ సీఎం పవన్

క్రీస్తు మార్గాన్ని అనుసరించే క్రైస్తవులందరికీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, సద్భావన, శాంతి, క్షమ అనేవి ఏసు క్రీస్తు మానవాళికి అందించిన సుగుణాలు అని పేర్కొన్నారు. క్రీస్తుపై నమ్మకం ఉన్న విశ్వాసులందరూ ఈ సుగుణాలను ఆచరించి శాంతి, దాన ధర్మాలకు ఆలంబనగా నిలవాలవాలని సూచించారు. విశ్వ మానవ సౌభ్రాతృత్వాన్ని పాదుగొల్పాలి. ఈ క్రిస్మస్ మానవాళి జీవితాల్లో ప్రేమ, శాంతి నింపాలని పవన్ కళ్యాణ్ కోరారు.

# తల్లితో కలిసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న వైఎస్ జగన్

ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ నాలుగు రోజుల కడప జిల్లా పర్యటనలో భాగంగా ఇవాళ పులివెందుల సీఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో తన తల్లి వైఎస్ విజయమ్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తల్లి చేయి పట్టుకుని కేక్ కట్ చేయించారు. కుమారుడిని దగ్గరకు తీసుకుని తల్లి విజయమ్మ ఆప్యాయంగా ముద్దు పెట్టారు. అంతకుముందు క్రిస్మస్ వేడుకల కోసం చర్చికి చేరుకున్న జగన్‌కు పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఇక ఇడుపులపాయ ప్రేయర్ హాల్‌లో జరిగిన ప్రత్యేక



ప్రార్థనల్లో జగన్, విజయమ్మతో పాటు కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు. గురు, శుక్రవారం కూడా మాజీ సీఎం కడప జిల్లాలో పర్యటించనున్నారు. కాగా, క్రిస్మస్ వేడుకల సందర్భంగా కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను జగన్ ఆవిష్కరించారు

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు ..

**అంబరాన్ని అంటిన క్రిస్మస్ వేడుకలు**
**ఎపి, తెలంగాణలలో చర్చిలలో కొత్తశోభ**
**భక్తులతో కిటకిట.. ప్రత్యేక ప్రార్థనలు**
**మెదక్ చర్చిలో భక్తులకు బిషప్ సందేశం**
**ఏసు నామస్మరణ తో మారుమోగిన గుణదల మేరిమాత చర్చి**

హైదరాబాద్ : ఎపి , తెలంగాణలలో క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటాయి. అటు ఏపీ ఇటు తెలంగాణలో చర్చిల్లో సందడి వాతావరణం కనిపించింది మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతుల్లో చర్చిలు వెలిగిపోతున్నాయి. ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనలతో నేడు చర్చిలు కిటకిటలాడుతున్నాయి. చిన్నారులు శాంతాక్లాజ్ వేషధారణలతో ఆకట్టుకుంటున్నారు. అర్ధరాత్రి నుంచే ప్రార్థనలు ప్రారంభించారు. ఏసుజన్మవృత్తాంతాన్ని తెలిపేలా భారీ సెట్టింగులతో చర్చిలు కళకళలాడుతున్నాయి. ఫాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి విశ్వాసులకు ఆశీస్సులు అందజేస్తున్నారు.

ఇక తెలంగాణలోని మెదక్ కెథడ్రల్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. నేటి తెల్లవారుజామున 4.30 గంటలకు ప్రాతఃకాల ఆరాధనతో మెదక్ చర్చిలో క్రిస్మస్ మహోత్సవం ప్రారంభమైంది. చర్చి ఆనవాయితీ ప్రకారం శిలువను ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రతిష్ఠించారు. ఇన్‌చార్జి బిషప్ రైట్ రెవరెండ్ రూబెన్ మార్క్ భక్తులకు దైవవాక్య సందేశం ఇచ్చారు. మెదక్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మెదక్ చర్చిని విద్యుత్ దీపాలతో అలంకరించారు. చిన్నారులకు వినోదం పంచేందుకు చర్చి ఆవరణలో రంగులరాట్నం ఏర్పాటు చేశారు. ముప్పై ఏళ్ల క్రితం చిన్న పాకలో ప్రార్థనలతో మొదలైనది అంచెలంచెలుగా విస్తరించింది. నేడు, ఇది ఆసియాలోనే అతిపెద్ద చర్చిగా మారింది. ఇది ఒకేసారి 40 వేల మందికి పైగా ప్రార్థన చేయడానికి సౌకర్యాలను కలిగి ఉంది.

ఖమ్మం జిల్లాలోఏసు ప్రభువు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ పండుగను ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా క్రైస్తవులు ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు. ఈ పండుగకు సర్వాంగ సుందరంగా చర్చీలు ముస్తాబు అయ్యాయి. క్రైస్తవ మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని సీఎస్ఐ చర్చిలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వేడుకల్లో పాల్గొని ప్రార్థనలు చేశారు. మంత్రి



మాట్లాడుతూ.. క్రైస్తవులందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. %వరంగల్ జిల్లాలలోహనుమకొండ జిల్లా కరుణాపురం క్రీస్తు జ్యోతి చర్చి ప్రార్థనలతో మార్మోగింది. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని చర్చి పరిసరాలను విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా తీర్చిదిద్దారు. ప్రార్థనా మందిరం క్రైస్తవ ఆరాధన, పాటలు , దేవుని పదాల పఠనంతో నిండిపోయింది. వరంగల్ జిల్లాలో క్రిస్మస్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. కాజీపేటలోని పలు ప్రార్థనా మందిరాలు విద్యుద్దీపాలతో దేదీప్యమానంగా వెలిశాయి. రాత్రి ప్రత్యేక పూజలు భక్తులను అలరించాయి. కాజీపేటలోని ఫాతిమానగర్ చర్చిలో అర్ధరాత్రి జరిగిన క్రిస్మస్ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

%ఎపిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. గుణదల మేరిమాత చర్చికి భక్తులు నేడు పోటెత్తారు.. ఈ సందర్భంగా ఇక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.. అలాగే ఎపిలో చర్చిలలో నేడు ప్రత్యేక కార్యక్రమాలు జరిపారు.

ప్రముఖుల శుభాకాంక్షలుఇక తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచంలో మానవాళికి ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏసు ప్రభువు ఆశయాలను గౌరవించేందుకు క్రిస్మస్ సంతోషకరమైన సందర్భమని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కూడా క్రైస్తవులకు క్రిస్మస్ గ్రీటింగ్ తెలిపారు.. ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన క్రిస్మస్ సందేశంలో క్రీస్తు బోధనలు సర్వదా ఆచరణీమని అన్నారు..

## కెన్ - బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన మోదీ

మధ్యప్రదేశ్ లోని ఖజురహోలో శంకుస్థాపన కార్యక్రమం
రెండు నదుల నీటిని ప్రాజెక్టు నమూనాలో పోసిన మోదీ
నదుల అనుసంధానం ద్వారా లక్షలాది రైతు కుటుంబాలకు లబ్ధి

కెన్ – బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. మధ్యప్రదేశ్ లోని ఖజురహోలో జరిగిన కార్యక్రమంలో శంకుస్థాపన చేశారు. రెండు నదుల నీటిని ప్రాజెక్టు నమూనాలో ప్రధాని పోశారు. అనంతరం రిమోట్ బటన్ సాయంతో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి జయంతిని పురస్కరించుకుని ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈ రెండు నదుల అనుసంధానం ద్వారా మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోని లక్షలాది రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. సాగునీటితో పాటు తాగునీటి సమస్య కూడా తీరనుంది.

## 'అంబేడ్కరే' 2025 ఎజెండా!

**రేపటి బెళగావి వర్కింగ్ కమిటీ భేటీలో**
**కాంగ్రెస్ కార్యాచరణ.. అమిత్‌షా రాజీనామా కోసం ఉద్యమం!**
**సమావేశానికి 'నవ సత్యాగ్రహ బైఠక్'గా నామకరణం**

న్యూఢిల్లీ, డిసెంబరు 24: అంబేడ్కర్‌ను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా రాజ్యసభలో అవమానించారంటూ పెద్దఎత్తున ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ అంశాన్నే ప్రధాన ఎజెండాగా చేసుకుని 2025లో ఉద్యమించడానికి కార్యాచరణ సిద్ధం చేయాలని గురువారం బెళగావిలో జరిగే వర్కింగ్ కమిటీ సమావేశంలో తీర్మానించనుంది. 1924లో మహాత్మాగాంధీ అధ్యక్షతన కర్ణాటకలోని బెళగావిలో జాతీయ కాంగ్రెస్ సదస్సు జరిగి వందేళ్లు గడచిన సందర్భంగా వర్కింగ్ కమిటీ భేటీని అక్కడ ఏర్పాటు చేశారు. అంబేడ్కర్‌కు జరిగిన అవమానాన్ని గట్టిగా జనంలోకి తీసుకెళ్లి ఉద్యమిస్తామని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, మీడియా–పబ్లిసిటీ విభాగం అధిపతి పవన్ ఖేరా మంగళవారమిక్కడ విలేకరులకు తెలిపారు. గురువారంనాటి సమావేశానికి 'నవ సత్యాగ్రహ బైఠక్' అని నామకరణం చేసినట్లు జైరాం వెల్లడించారు.

తమ పార్టీ ఈ వారాన్ని 'అంబేడ్కర్ సమ్మాన్ సప్తాహ'గా పాటిస్తున్నట్లు తెలిపారు. అమిత్‌షాను హోం మంత్రిగా తొలగించడం.. ఆయన తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పడమే ఈ సమస్యకు ఏకైక పరిష్కారమన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని ప్రధాని మోదీ, బీజేపీ భావిస్తున్నారని.. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అంబేడ్కర్‌కు జరిగిన అవమానంపై ఏం చేయాలి.. భవిష్యత్‌లో ఎలాంటి కార్యాచరణ చేపట్టాలో వర్కింగ్ కమిటీ భేటీలో లోతుగా చర్చిస్తామని వేణుగోపాల్ చెప్పారు. అమిత్‌షా రాజీనామాను డిమాండ్ చేస్తూ.. మంగళవారం దేశవ్యాప్తంగా జిల్లా కాంగ్రెస్ కమిటీలు ప్రదర్శనలు నిర్వహించి కలెక్టర్ల ద్వారా రాష్ట్రపతికి మెమోరాండం సమర్పించాయన్నారు. గురువారం మధ్యాహ్నం 2.30 గంటలకు నవ సత్యాగ్రహ బైఠక్ ప్రారంభమవుతుందన్నారు. మర్నాడు 27న బెళగావిలోనే 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' ర్యాలీ జరుగుతుందని.. ఇందులో లక్షలమంది కార్యకర్తలు, ఎంపీలు, ఏఐసీసీ సభ్యులు పాల్గొంటారని తెలిపారు.

## ప్రధాని నరేంద్రమోదీతో చంద్ర బాబు భేటి



న్యూ ఢిల్లీ : ప్రధాని నరేంద్రమోదీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడునేడు ఢిల్లీ లో భేటీ అయ్యారు. రాబోయే కేంద్ర బడ్జెట్?లో ఏపీకి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అలాగే రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై వారి మధ్య చర్చ జరిగింది.

గత ఆరు నెలల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, పోలవరం ప్రాజెక్టు పనుల్లో పురోగతిని చంద్రబాబు వివరించినట్టు సమాచారం. దాదాపు గంటకు పైగా ప్రధానితో చంద్రబాబు సమావేశం కొనసాగింది. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు కే రామ్మోహన్ నాయుడు, శ్రీనివాసవర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీ కృష్ణదేవరాయలు కూడా పాల్గొన్నారు. అనంతరం కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ .అయిన చంద్ర బాబు ఎపి అభివృద్ధికి సహకరించ వలసింది గా కోరారు.

## వేంపెంట గ్రామంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర.శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ల సహకారంతో నూతన బోరు.

పాములపాడు డిసెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్):-

పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర.శివానందరెడ్డి, నందికొట్కూరు నియోజవర్గం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ల ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్- వై.మాణిక్యమ్మ, మాజీ ఎంపిటిసి- జేవీ.లక్ష్మీకాంత్ రెడ్డి మోహన్ గౌడ్, గంటా.రమేష్, మల్లికార్జున నాయుడు, గంట.మధు సుధాకర్, లెనిన్ బాబు, ఆది రెడ్డి, లక్ష్మణ్ నాయక్, వై.దానమయ్య, జనసేన శేషు, ఏసేపు, బాలస్వామి, బోయ.నాగశేషులు, కృష్ణ, హుసేని, రామచంద్రనాయక్ ల ఆధ్వర్యంలో బీసీ కాలనీలో బోర్ వేయించడం జరిగింది. ఈ బీసీ కాలనీలో చాలా సంవత్సరాల నుంచి నీటి కొరత ఉందని నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర. శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ల దృష్టికి మేము తీసుకువెళ్లడం జరిగిందన్నారు. వారు స్పందించి గ్రామంలో ప్రజలు పడే ఇబ్బంది తెలుసుకొని బోర్ వెల్స్ ను పంపించడం జరిగింది. మా ఆధ్వర్యంలో బీసీ కాలనీలో బోరు వేయగా దాదాపు పుష్కలంగా 3 ఇంచుల నీళ్లు పడ్డాయన్నారు. నీటి సమస్యను తీర్చిన నాయకులకు కాలనీ ప్రజలు, గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



## బాక్సింగ్ పోటీలలో పతకాలు సాధించిన నంద్యాల క్రీడాకారులు . అభినందించిన డాక్టర్ రవి కృష్ణ.

నంద్యాల డిసెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్) :

కోయలకుంట్ల లో సోమవారం ఏ ఎన్ కె ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహించిన ఆహ్వాన ప్రాంతీయ బాక్సింగ్ పోటీలలో నంద్యాల జిల్లా బాక్సింగ్ అకాడమీ క్రీడాకారులు 11 మంది వివిధ వయసు కేటగిరీలలో బంగారు పతకాలు సాధించారు.

ఈ సందర్భంగా బుధవారం కళారాధన కార్యాలయంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ ఒలింపిక్ కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ విజేతలను,శిక్షణ ఇచ్చిన సర్దార ఖాన్,షా నవాజ్ ఖాన్ లను అభినందించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ బాక్సింగ్ లో చిన్నారులు ఆసక్తి కనపరచడం అభినందనీయమని, భవిష్యత్తులో రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీలలో కూడా పాల్గొనడానికి అవసరమైన తర్ఫీదు పొంది, నిరంతర సాధన ద్వారా విజయాలు సాధించాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, నంద్యాల జిల్లా బాక్సింగ్ అకాడమీ సంయుక్త కార్యదర్శి సర్దార్ ఖాన్, కార్యవర్గ సభ్యుడు షానవాజ్ ఖాన్, పతకాలు సాధించిన క్రీడాకారులు పాల్గొన్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులు:జిలాన్,ఆదిల్, చేతన్, తన్వీర్, ముబాశిర, దేవాన్ష్, రితిక, ఆసిద్,ఆఫ్రా ,మంజునాథ్, అజయ్ లు వివిధ వయస్సు కేటగిరీలలో స్వర్ణ పతకాలు, ప్రశంస పత్రాలు అందుకున్నారు.

## జిల్లాలో గురువారం 20 గ్రామాలలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ

కర్నూలు, డిసెంబర్ 25( రిపబ్లిక్ న్యూస్):-

జిల్లాలో గురువారం 20 ఆ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు...

ఆదోని రెవెన్యూ డివిజన్ లోని గోనెగండ్ల మండలంలోని పెద్ద మర్రివీడు గ్రామం, నందవరం మండలంలోని జోహారపురం గ్రామం, ఎమ్మిగనూరు మండలంలోని కందనాతి గ్రామం,కోసగి మండలం లోని సజ్జలగూడెం గ్రామం, కౌతాళం మండలంలోని పొడలకుంట గ్రామం,మంత్రాలయం మండలంలోని బసాపురం గ్రామం, ఆదోని మండలంలోని కపటి గ్రామం, కోసగి మండలం లోని ఎండపల్లి గ్రామం, హొలగుంద మండలంలోని హొళగుంద గ్రామం, కౌతాళం మండలంలోని మదిరి గ్రామం.

కర్నూలు రెవెన్యూ డివిజన్లో ని ఓర్వకల్లు మండలంలోని తిప్పయ్య పల్లి గ్రామం, కల్లూరు మండలంలోని బస్తిపాడు గ్రామం, వెల్దుర్తి మండలం లో నర్లాపురం గ్రామం, కర్నూలు రూరల్ లోని ఎదురూరు గ్రామం,పత్తికొండ రెవెన్యూ డివిజన్లోని తుగ్గలి మండలంలోని తుగ్గలి గ్రామం, ఆలూరు మండలంలోని కమ్మరిచేడు గ్రామం, చిప్పగిరి మండలంలోని ఖాజాపురం గ్రామం,ఆస్పరి మండలంలోని తురువగల్ గ్రామం,హోలహర్వి మండలంలోని గుల్యం గ్రామం, జె కొసల్లి గ్రామం,లలో మొత్తము 20 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు...

## ఘనంగా వెలుగోడు మండలం లో క్రిస్మస్ వేడుకలు.



క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న క్రిస్టియన్ సోదరీ సోదరులు

### ప్రపంచ శాంతి కోసం పాటుపడుదాం రెవరెండ్ మైకేల్ శ్యామ్ సుందర్.

వెలుగోడు డిసెంబర్ 25 రిపబ్లిక్ న్యూస్ వెలుగోడు



బైబిల్ వాక్యాన్ని వినిపిస్తున్న రెవరెండ్ మైకేల్ శ్యాంసుందర్

మండలంలో బుధవారం నాడు మండలం లోని ఆయా చర్చిలలో క్రిస్మస్ వేడుకలను క్రిస్టియన్ సోదరీ, సోదరులు ఘనంగా నిర్వహించారు.చర్చిలను విద్యుత్ అలంకరణలతో ముస్తాబు చేశారు. వెలుగోడు పట్టణ సి ఎస్ ఐ చర్చిలో రెవరెండ్ మైకేల్ శ్యామ్ సుందర్ బైబిల్ వాక్యాన్ని భక్తులకు వినిపించారు.సమస్త భక్తులందరూ ప్రపంచశాంతి కోసం పాటుపడాలన్నారు. అదేవిధంగా ఆర్ సి ఎం, హొసన్నా, తదితరులు చర్చిలలో పాస్టర్లచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం కులమతాలకు అతీతంగా పట్టణ ప్రజలు క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మహానంది: కోనేరులో పడిపోయిన బంగారు డాలర్ అప్పగింత



**మహానంది, డిసెంబర్ 25,( రిపబ్లిక్ న్యూస్):**

**తెలంగాణ ట్రాన్స్కో డిపార్ట్మెంట్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి రాజశేఖర్ కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం మహానంది వచ్చారు. ఆలయానికి వచ్చిన ఆయన స్థానిక చిన్న కోనేరులో స్నానం చేస్తుండగా బంగారు డాలర్ కోనేరులో పడిపోయింది. బయటికి వచ్చిన రాజశేఖర్ గుర్తించి వెంటనే హోంగార్డు శివరాంకు సమాచారం అందించారు. స్థానిక చెంచు యువకుల చేత వెతికించి దొరికిన డాలర్ను ఏఈఓ మధు ఆధ్వర్యంలో భక్తుడికి అందించారు.**

### ఆ మూడు కేసుల మద్యం ఏమైనట్లు..?.

# వచ్చింది ఎక్సైజ్ పోలీస్ లా?నీకిలినా?

మహానంది, డిసెంబరు25, (రిపబ్లిక్ న్యూస్):

మహానంది మండలంలోని ఒక గ్రామంలో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసుల పేరుతో బెల్ట్ షాపు పై దాడులు నిర్వహించి దాదాపు మూడు కేసులు(144) బాటిళ్ళు మద్యంబాటిళ్లను మూడు రోజుల క్రితం స్వాధీనం చేసుకున్నట్లు విశ్వాసనీయ సమాచారం. స్వాధీనం చేసుకున్నట్లుగా భావిస్తున్న ఆ మద్యం మూడు కేసులు ఏమైనట్లు.? అనేది చర్చనీయంశంగా మారినట్లు తెలుస్తుంది. వీటికి సంబంధించి ఇంతవరకు సంబంధిత ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో అప్పగించలేదని సమాచారం. స్వాధీనం చేసుకున్న మధ్యానికి సంబంధించి అది ఎక్కడి నుంచి వచ్చాయి, సప్లై చేసిన మద్యం దుకాణానికి సంబంధించి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు, వివరాలు ఎందుకు వెల్లడించడం లేదు అనేది పలు విమర్శలకు తావిస్తున్నట్లు తెలుస్తుంది. దీనిపై సంబంధిత ఎక్సైజ్ వర్గాలను వివరణ కోరగా ఇంతవరకు మాకు ఎలాంటి సమాచారం లేదని, ఎవరు దాడి చేశారో ఎంత మధ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు అనే వివరాలు మాకు అందజేయలేదు అన్నారు. ఇంతకు ఆ మద్యం బాటిళ్లు ఏమైనట్లు అనేది ప్రశ్నార్థకంగా మారినట్లు సమాచారం. ఇంతకు మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నది అసలు పోలీసు లేనా నకిలీ పోలీసు ల అన్నది తెలియాలసి ఉంది.

# సాగునీటి సంఘాలన్నీ ఏకగ్రీవం

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల్లో ప్రజాస్వామ్య పాలన ప్రారంభమైంది.

సాగునీటి సంఘాల సమాఖ్యలన్నిటికీ ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి.

సాగునీటి సంఘాలన్నీ ఏకగ్రీవం

మొత్తం చుట్టేసిన కూటమి

245 డిస్ట్రిబ్యూటరీ, 18 మేజర్,15 మీడియం ప్రాజెక్టు కమిటీలు కైవసం

వైసీపీకి సున్నా.. జగన్ అసహనం

నామినేషన్లు వేయనివ్వలేదని ప్రచారం



**అమరావతి, డిసెంబరు 25 :**

**రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల్లో ప్రజాస్వామ్య పాలన ప్రారంభమైంది. సాగునీటి సంఘాల సమాఖ్యలన్నిటికీ ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి. 2019-24 మధ్య సాగునీటి ప్రాజెక్టులకు జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. నిర్వహణకు కూడా పైసా ఇవ్వకుండా మొండిచేయి చూపింది. పైగా సాగునీటి సంఘాల ద్వారా 2014-19 మధ్యకాలంలో నీరు చెట్టుకింద చేపట్టిన పనులకు బిల్లులనూ చెల్లించలేదు. ముఖ్యమంత్రిగా జగన్ సాగునీటి సంఘాల పట్ల వ్యవహరించిన తీరుపై రైతులు, రైతు నేతల్లో తీవ్ర ఆగ్రహం గూడుకట్టుకుంది. దీని ఫలితంగానే ఇప్పుడు చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ నేతలు విజయఢంకా మోగించారు. రాష్ట్రంలోని మేజర్ ప్రాజెక్టుల పరిధిలోని 21,060, మీడియం ప్రాజెక్టుల పరిధిలో 3,192, మైనర్ ఇరిగేషన్ పరిధిలోని 21,768.. మొత్తంగా 49,020 టెరిటోరియల్ కమిటీలకు జరిగిన ఎన్నికలు వాటికి ఏకపక్షమయ్యాయి. అదేవిధంగా మేజర్ ప్రాజెక్టుల వరిధిలోని 245 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 18 మేజర్ ప్రాజెక్టు కమిటీలు, మీడియం ప్రాజెక్టుల పరిధిలోని 15 కమిటీలు కూటమి వశమయ్యాయి. వైసీపీకి ఒక్కటి కూడా దక్కలేదు. చివరకు జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల సహా... కడవ జిల్లాలోనూ సాగునీటి సంఘాల ఎన్నికల్లో పోటీకి వైసీపీ నాయకులెవరూ ముందుకు రాలేదు. తమ నామినేషన్లను సాంకేతిక కారణాలను చూపి తిరస్కరించారంటూ కొందరు నేతలు ఆరోపణలు చేస్తున్నా.. వాస్తవానికి చాలా మంది కావాలనే నామినేషన్లలో పూర్తి సమాచారాన్ని ఇవ్వలేదని తెలుస్తోంది.**

**సార్వత్రిక ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలకు గాను పులివెందుల సహా 11 స్థానాలకే వైసీపీ పరిమితం కావడంతో ఆ పార్టీ నేతలు, శ్రేణులు పరాజయ భారం నుంచి ఇప్పటికీ బయటపడలేదు. అందుకే నీటి సంఘాల ఎన్నికలపై ఆసక్తి చూపలేదు. దీనిని మరుగుపరచి.. తమ వారిని నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని జగన్ ప్రచారం చేస్తున్నారు. అయితే సాగునీటి ఎన్నికల్లో ఎంతమంది వైసీపీ నేతలు నామినేషన్లు వేసేందుకు సిద్ధపడ్డారో ఆయన వెల్లడించాలని కూటమి పార్టీలు సవాల్ విసురుతున్నాయి. ఆయన అధికారంలో ఉన్నప్పుడు జరిగిన మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో ప్రతిపక్షాలను నామినేషన్లు వేయనివ్వకపోవడం, వేసినా దొంగ సంతకాలతో ఉపసంహరణలు, అపహరణలు, దౌర్జన్యాలు, బెదిరింపులతో వాటిని కైవసం చేసుకున్న సంగతి గుర్తుచేస్తున్నాయి. కాగా.. ఎన్నికలు ఏకగ్రీవంగా ముగియడంతో ప్రాజెక్టుల యాజమాన్య నిర్వహణపై కమిటీలు దృష్టి సారించాయి ప్రధానమైన శ్రీశైలం, నాగార్జున సాగర్, ధవళేశ్వరం వంటి మేజర్ ప్రాజెక్టులతో పాటు మధ్యతరహా చిన్నతరహా నీటి వనరుల అభివృద్ధి పనులు వేగం పుంజుకోనున్నాయి.**

# నవ్యాంధ్రలో నవశకం!

**ఏపీ వైపు సౌదీ చూపు**
**లక్ష కోట్ల రూపాయల పెట్టుబడి**
**10 మిలియన్ టన్నుల సామర్థ్యం**
**కూటమి ప్రభుత్వం రావడంతో ఏపీ పెట్టుబడుల గమ్యస్థానంగా మారుతోంది. చమురు దిగ్గజ సంస్థ 'సౌదీ అరాంకో'.. రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతోంది. రామాయపట్నంలో బీపీసీఎల్ తలపెట్టిన గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ-పెట్రో కాంప్లెక్స్ నిర్మాణంలో ఈ సంస్థ కీలక భాగస్వామి కానుంది. ఈ ప్రాజెక్టు రూపంలో రూ.లక్ష కోట్ల మేర పెట్టుబడులు రానున్నాయి. మరోవైపు అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో మరో ఫార్మా సెజ్‌ను కేంద్రం మంజూరు చేసింది.**
**బీపీసీఎల్‌తో కలిసి భారీ రిఫైనరీకి రెడీ!**
**రామాయపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ - పెట్రో కాంప్లెక్స్**
**జాయింట్ వెంచర్ కింద నెలకొల్పేందుకు సుముఖత**
**గ్రీన్‌ఫీల్డ్ విధానాలపై 'సౌదీ అరాంకో' ఆసక్తి**
**ప్రపంచ అగ్రగామి చమురు ఉత్పాదక సంస్థ ఇది**
**మహారాష్ట్ర, యూపీలను కాదని ఏపీ వైపు మొగ్గు**
**ప్రాజెక్టు కోసం పలుదఫాలు ఢిల్లీకి బాబు**
**బీపీసీఎల్, కేంద్ర పెద్దలతో విస్తృత చర్చలు**
**ఎట్టకేలకు రాష్ట్రానికి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు**
**మోదీ సౌదీ పర్యటనలో ప్రస్తావించే వీలు**
**త్వరలో దావోస్‌లో సౌదీ బృందంతో బాబు భేటీ!**




**గల్ఫ్ ప్రతినిధి):**

ఆంధ్రప్రదేశ్‌లోకి చమురు రంగం నుంచి భారీ పెట్టుబడులు తరలి రానున్నాయి. దాదాపు రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో రాష్ట్రానికి వచ్చేందుకు ప్రపంచ అగ్రగామి చమురు ఉత్పాదక సంస్థ 'సౌదీ అరాంకో' ఆసక్తితో ఉంది. భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌తో (బీపీసీఎల్) కలిసి ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ కం పెట్రో కాంప్లెక్స్ నిర్మాణానికి మొగ్గు చూపుతోంది. నిజానికి ఈ మెగా ఆఫర్‌ను అందుకోవడానికి మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ ప్రయత్నించినా.. చివరకు ఏపీ దానిని దక్కించుకోవడం విశేషం. నిజానికి, ఆ రెండు రాష్ట్రాల్లో యూపీ బీజేపీ పాలిత రాష్ట్రం. అయినా.. కేంద్ర చమురు సంస్థ బీపీసీఎల్ ఏపీ వైపే మొగ్గింది. రామాయపట్నంలో 10 లేదా 12 మిలియన్ టన్నుల వార్షిక ఉత్పాదక సామర్థ్యంతో 'సౌదీ అరాంకో'తో జాయింట్ వెంచర్ కింద నిర్మించేందుకు సిద్ధమైంది. 'ఇది నిజంగా అద్భుతమే'ననే వ్యాఖ్యలు పారిశ్రామిక వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. అయితే, ఈ అద్భుతాన్ని సాకారం చేయడంలో కొన్ని అంశాలు కీలకంగా పనిచేశాయని చెబుతున్నారు.

గ్రీన్‌ఫీల్డ్‌పై సౌదీ మక్కువ!

రిఫైనరీ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన నెల్లూరు జిల్లా రామాయపట్నం, శ్రీకాకుళం జిల్లా మూలపేట, కృష్ణా జిల్లా మచిలీపట్నం.. ఇలా మూడూ గ్రీన్ ఫీల్డ్ రేవు కేంద్రాలే. చంద్రబాబు స్వతహాగానే గ్రీన్‌ఫీల్డ్ విధానానికి గట్టి మద్దతుదారు. రాజధాని అమరావతి నిర్మాణం మొదలు భోగాపురం విమానాశ్రయంఏర్పాటు వరకు ఆయన ప్రభుత్వం ఇదే విధానాన్ని అనుసరిస్తోంది. మరోవైపు.. సౌదీ అరేబియా గ్రీన్ ఫీల్డ్ విధానానికి పెద్దపీట వేస్తోంది. 'సౌదీ అరాంకో' ప్రతినిధులతో భారత అధికారులు జరిపిన చర్చల్లో ఈ అంశం ప్రముఖంగా పరిశీలనకు వచ్చినట్టు సమాచారం. ఇదే అంశం ఏపీకి బాగా కలిసి వచ్చిందని చెబుతున్నారు.

మెప్పించిన బాబు హుందాతనం

బీపీసీఎల్‌తో జరిపిన పలు సంప్రదింపుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాలను సీఎం చంద్రబాబు రిఫైనరీ కోసం సూచించారు. బందరు అయితే బాగుంటుంది అని ఆయన ప్రతిపాదించారు. కానీ, అక్కడే కావాలి.. అని స్థలం విషయంలో పట్టుబట్టలేదు. వచ్చేది ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టు. అది ఏపీకి రావడమే ముఖ్యం అన్నట్టు చంద్రబాబు వ్యవహరించారు. ఆయన ప్రదర్శించిన హుందాతనం కేంద్ర మంత్రులు, ఆయా మంత్రిత్వ శాఖలను బాగా ఆకట్టుకున్నదని చెబుతున్నారు. కాగా, దావోసలో త్వరలో జరిగే పెట్టుబడుల సదస్సులో చంద్రబాబు.. సౌదీ అరేబియా. ఇతర గల్ఫ్ నేతలతో ఈ దిశగా సమావేశం కానున్నారని తెలుస్తోంది.

## కలిసొచ్చిన కేంద్రం సహకారం..

మహారాష్ట్రలోని రత్నగిరిని గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ ఏర్పాటుకు తొలుత పరిశీలించారు. మరాఠా నాయకుల మధ్య గొడవల కారణంగా బీపీసీఎల్ వెనక్కి తగ్గింది. ఆ తర్వాత ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్ (ప్రయాగ్‌రాజ్) పేరు తెరపైకి వచ్చింది. బీజేపీ పాలిత రాష్ట్రం కావడంతో దాదాపు అక్కడే రిఫైనరీ ఏర్పాటవుతుందని అంతా భావించారు. కారణం తెలియదుగానీ, కేంద్ర ప్రభుత్వమే అక్కడ నెలకొల్పేందుకు ఇష్టపడలేదు. మరోవైపు ఈ ప్రాజెక్టు కోసం చంద్రబాబు పలు సార్లు ఢిల్లీలో పర్యటించారు. ఈ క్రమంలో రిఫైనరీ గురించి భారతీయ అధికారులు అటు 'సౌదీ అరాంకో'తోను, ఇటు ముఖ్యమంత్రి చంద్రబాబుతోను పలుదఫాలు చర్చలు జరిపారు. మోదీ కేబినెట్‌లో కీలక మంత్రులు పీయూశ్ గోయల్, హర్దీప్ సింగ్ పూరీ, ఎస్ జైశంకర్‌లు ఏపీకి ఈ ప్రాజెక్టు ఇవ్వడానికి పూర్తి సానుకూలత వ్యక్తం చేసినట్టు సమాచారం. పీయూశ్ గోయల్ ఇప్పటికే పలుసార్లు సౌదీ అరేబియాకు వెళ్లి అధికారులతో చర్చలు జరిపారు. త్వరలో ప్రధాని నరేంద్ర మోదీ కూడ సౌదీ నాయకత్వంతో సమావేశం కానున్నారని, అందులో దీనికి సంబంధించి ఒక ప్రకటన చేస్తారని భావిస్తున్నారు.

## ఇది రెండో రిఫైనరీ!

రాష్ట్రంలో తొలి రిఫైనరీ విశాఖపట్నంలో ఏర్పాటైంది. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో అమెరికాకు చెందిన సంస్థ దీనిని ఏర్పాటుచేసింది. జాతీయీకరణలో భాగంగా ఈ రిఫైనరీ హిందుస్థాన్ పెట్రోలియం లిమిటెడ్ కార్పొరేషన్ యాజమాన్యం కిందకు వెళ్లింది. రామాయపట్నంలో ఇప్పుడు ఏర్పాటు చేసేది రెండో రిఫైనరీ అవుతుంది. బీపీసీఎల్ భారతదేశంలో ఇప్పటికే మూడు రిఫైనరీలను నిర్వహిస్తోంది. రామాయపట్నంలో తలపెట్టింది ఈ వరుసలో నాలుగోది కానుంది.

## అందుకే.. ఆంధ్రా!

ఉక్రెయిన్‌తో యుద్ధం తర్వాత భారత్‌కు రష్యా చమురు ఉత్పత్తుల ఎగుమతులు గణనీయంగా పెరిగాయి. యుద్ధం కారణంగా భరించాల్సి వస్తున్న ఆర్థిక నష్టాలనుంచి, అంతర్జాతీయంగా ఎదుర్కొంటున్న ఆంక్షల నుంచి బయటపడేందుకు భారీ రాయితీలతో మనకు చమురు ఉత్పత్తులను రష్యా ఎగుమతి చేస్తోంది. సౌదీ అరేబియాను దాటుకుని మరీ మన చమురు మార్కెట్‌లోకి రష్యా దూసుకొచ్చింది. దీంతో అనివార్యంగా భారత్‌పై సౌదీ అరేబియా ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారతదేశం గుండా ఆగ్నేయాసియా దేశాలకు చమురు సరఫరా చేయడానికి దీర్ఘకాలిక వ్యూహాలను సిద్ధం చేసుకొంటోంది. ఈ క్రమంలో బంగాళాఖాత తీరంలోని ఆంధ్రా తీరం అనువైన ప్రాంతంగా కనిపించింది. అందువల్లే.. చర్చల్లో భాగంగా భారతీయ అధికారులు.. ఆంధ్రప్రదేశ్ ప్రస్తావన తీసుకురాగా, 'సౌదీ అరాంకో' సానుకూలంగా స్పందించినట్టు సమాచారం.

